





ఎండ మాడ్చేస్తోంది.

వాచీ ...సుకొని మరోసారి తిట్టు కున్నాను. ఒకటిన్నరయింది. ఆదివారం కదా టికెట్ దొరకదేమోనని ముందుగా వచ్చాను. ఇంగ్లీష్ పిక్చర్ కావడంతో రెండుంబావు వరకూ బుకింగ్ తీయడు. అప్పటి దాకా. వెయిట్ ఇన్ ది క్యూ బిజినెస్స్! విసుగ్గా ఉంది.

అప్పటికే నాముందో పదిమంది. వెనకాలో పదిహేనుమంది చేర్చారు. మలుపు తిరిగిన క్యూలో సరిగ్గా మలుపు దగ్గర నేనున్నాను. అందర్నీ ఓసారి పరకాయించి చూశాను. చాలా తక్కువమంది చదువుకున్న వారిలా వున్నారు. నాలోని సుపీరియారిటీ కాంప్లెక్సు నమిలేయసాగింది. మిగిలినవాళ్ళకు ఇంగ్లీషేం అర్థమౌతుందని వచ్చారు ?

ఎవడువీడు? ఆలోచనల్లోపడి గమనించలేదు క్యూలో నిలబడకుండా నా పక్కన నిలబడ్డాడు అర్థమైంది. క్యూలో నిల్చోటానికి బద్ధకించి ఈ పన్నుగడ పన్నాడన్నమాట! ఇటువంటి కేసులు చాలా చూశాను.

ఎలా దూరతాడో చూస్తాను. ఇటువంటి అన్యాయాన్ని సహించకూడదు. ఇటువంటి చిన్న విషయాల నుంచే అవినీతి ప్రారంభమౌతుంది. నాబోటి చదువుకున్న వాళ్ళు కూడా చూస్తూ ఊరుకుంటే దేశంలో అక్రమం పెరిగిపోదూ? బుకింగ్ తీయనీ అప్పుడు చెప్తాను వీడి పని. అనుకున్నాను.

అవినీతిని నిరోధించి దేశానికో మహోపకారం చేయాలనే గట్టి నిర్ణయం తీసుకున్నతర్వాత మనసు కుదుటబడింది.

ఏదో మూలనుంచి అంతరాత్మ మెల్లిగా గొణగనారంభించింది. చేతిలో సూట్ కేస్ ఉంది. ఏ ఊరుగూరు బాపతేమో? పాపం. టికెట్ దొరక్కపోతే ఇబ్బందిపడతాడేమో? - అని. కాని ఒక్క కసురు కసిరి దాన్నోరు మూయించాను.

ప్చ్.... ఇంకా బుకింగ్ తెరవడేం.

అనుకుని మళ్ళీ ఓసారి చుట్టూ చూశాను. అరె ! ఆ టీ స్టాల్ దగ్గరుంది విజయ్ అనుకుంటాను. సందేహంలేదు. వాడే ! సినిమాకు వచ్చి ఉంటాడు. ఇప్పుడొచ్చి క్యూలో నిల్చుంటే టికెట్ దొరికేలాలేదు. ఇప్పుడెలా ?

అంతలో మెరుపులా ఓ ఆలోచనొచ్చింది.

"ఎక్స్యూజ్ మీ. ఇప్పుడే వస్తాను. కాస్త ప్లేస్ చూస్తూండండి" అని వెనకనున్నవాడితో చెప్పి క్యూలోంచి బయటపడి విజయ్‌ను చేరాను.

"ఏరా! సినిమాకేనా?

"అవున్నా. కాని టికెట్ దొరికేలాలేదు" అన్నాడు కొండవీటి చాంతాడులా పెరిగిన క్యూని చూస్తూ.

"ఏం ఫర్వాలేదు నాతోరా!" అన్జెప్పి వాడిని లాక్కొచ్చి క్యూలో నాముందు నిల్చోబెట్టాను. వెనక వాడేదో చెప్పబోయాడు.

"సారీ అండీ! ఇద్దరం స్నేహితులం. ఇప్పుడు వెళ్ళి వెనకాల నుంచుంటే ఇబ్బందిపడతాం" అని మళ్ళీ మాట్లాడకుండా చేశాను.

"ఇందాకేదో దేశాన్నుద్ధరించబోయావే" అని అంతరాత్మ ఎత్తిపొడవడం ఆరభించింది. మరోసారి దాన్ని కసిరాను.

అప్పుడే బుకింగ్ తెరిచారు. ★

---

సుబ్బారావుది దుర్గ వాళ్ళ పక్క ఇల్లు.

అతను ఆ వూళ్ళో వుండి చదువుకునేవాడు. దుర్గ వాళ్ళదీ. సుబ్బారావు వాళ్ళదీ ఒకే ఊరే కాకుండా దూరం చుట్టరికం కూడా వుండటంతో దుర్గవాళ్ళు అతన్ని కనిపెట్టి చూస్తూండేవాళ్ళు. సుబ్బారావు కంటె దుర్గ చిన్నపిల్ల. ఆమెని సుబ్బారావు గౌనులు వేసుకునేటప్పట్నించీ ఎరుగును. ఇప్పటికీ దుర్గ అతని తిండీ. తిప్పలూ కనుక్కుంటుంది. కబుర్లు చెప్తుంది తను చదివే పుస్తకాల విశేషాలు విమర్శిస్తుంది.

సుబ్బారావునికూడా నాలెడ్జి పెంచుకోమని పోరు పెడ్తుంది అంతా బాగానె వుందిగానీ. అతన్ని చిన్నపిల్లాడికింద లెక్కేస్తుంది. సుబ్బారావుకి మొదట కోపం వచ్చినా ఆమె తనని అలా విసుక్కోవటం తర్వాత హాయిగానే వుంటుంది. అవీ. ఇవీ అన్నీ లెక్కేసుకుని సుబ్బారావు తను కాస్తా దుర్గని ప్రేమించేస్తున్నట్లుగా లెక్కేసుకున్నాడు. అలా ఊరుకున్నా పొయేది.




మూడురోజుల క్రితం ఏం చేశాడు మరి..

ఆ రోజున యాపిల్ కోసుకు తిందామని బుద్ధి పుట్టింది. సరే, ముందు చాకు



ఏవిటీ వికవికలు, పకపకలు
మా ఆవిడ భరతనాట్యం నేర్చుకుంటుంది

పమును చూడటంకోసం ఇలా వేలుమీద రాసుకున్నాడు. అంతే. ఇంతలోతుగా కోసుకుపోయి రక్తం బొటబొటా కారింది. అదిగో అప్పుడొచ్చింది దుర్గ కాకరకాయ కూర తీసుకొని. ముందు కంగారుపడింది. తర్వాత తను మొత్తుకుంటున్నా వినకుండా కాస్త టింక్చర్ వేసి 'భగ్గు'మనిపించింది. వాళ్ళింటికి పరిగెత్తుకెళ్ళి దూదీ, బ్యాండేజీ తాడూ తెచ్చి కట్టుకట్టింది పైగా, "మూడు వీశెల ముల్లక్కాడలు తరగటమంటే సునాయాసంగా తరిగే మగాడివి యాపిలు కోసుకోటం రాక వేలు తెగ్గోసుకొని, పైగా మందేయించుకోడానికి చిందులేస్తున్నావా" అని పగలబడి నవ్వింది.

అదుగో, అప్పుడే ఆమెని అలా చూస్తోంటే అన్పించింది తనకి ఒకసారి ఆటపట్టించాలని. కూర్చుని ఆ మాటా, ఈ మాటా అన్నాక, టాపిక్ సినిమాల్లోకి మార్చి కొంచెం ఎగతాళిగా అన్నాడు. "నువ్వేంటో చెబుతావుగాని దుర్గా! మొన్నొక సినిమాలో ఒక హీరోయిను ఎవడో విలన్నుంచి తప్పించుకోడానికి కొండమీద నుంచి "ధన్" మని దూకింది. ఇదే యాక్చువల్ లైఫ్‌లో అలా జరిగేనా అంట. నేనైతే అలా దూకనుబాబూ" అని

దుర్గ పరిహాసంగా నవ్వింది. "ఐబ్బ, సుబ్బారావూ - నువ్వు ఆడపిల్లవి కావు సరేనా నీ కెందుకా గొడవ" అంది.

తనీసారి ఉక్రోషంగా అన్నాడు "ఓయబ్బో, బయల్దేరింది పెద్ద ఆడపిల్ల. ఏం ఏంచేస్తావేంటీ. నువ్వైతే దూకుతావా"

దుర్గ తనని పరిశీలనగా చూసింది. "సీరియస్‌గా చెప్పనా! నువ్వు కారుడ్రైవ్ చేస్తున్నావనుకో. ఒక మనిషీ, ఒక కోడి పిల్లా దారికి అడ్డం వచ్చినాయ్ అనుకో. దేన్నో ఒకదాన్ని చంపటం తప్పనిసరి. దేన్ని శాక్రిఫైస్ చేస్తావు" అంది.

తను నవ్వాడు ఈ మాత్రం కూడా తెలీదా అన్నట్లు. "కోడిపిల్లనే. మనిషిని చంపితే తర్వాత మనం చావవలసిరాదా" అన్నాడు.

"నువ్వడిగిన ప్రశ్నకి ఇందులో జవాబుంది చూస్కో" అంది దుర్గ తను స్థాణువైపోయాడు. అప్పుడొచ్చింది ఉన్నతమైన తెలివి తక్కువ ఆలోచన దుర్గకి. పెర్సనల్‌గా తనంటే వున్న భావం చూడా లనుకొని తప్పుదారి తొక్కాడు.

మరైతే దుర్గా ఫలాని సినిమాలో హీరోయిను ఇలాంటి సిట్యువేషనులోనే విలన్ను చంపి పారేస్తుంది. మరి దీనికేం చెబుతావు" అన్నాడు కవ్వింపుగా.

దుర్గ చిరాగ్గా చూసింది "నువ్వు సినిమాలు చూడ్డం మానెయ్" అంది.

తను ధైర్యం తెచ్చుకుంటూ అన్నాడు. "అది కాదు దుర్గా చెప్పు. నువ్వే అలాంటి స్థానంలో వుంటే...."

దుర్గ మొదట తీక్షణంగా చూసింది. మళ్ళీ శాంతంగా అయిపోయి "ఏం నాయనా సుబ్బారావ్, ఏవన్నా కథలుగానీ రాస్తున్నావా" అంది తాపీగా.

"ఏం లేదుగానీ, నువ్విప్పుడు ఆ పరిస్థితుల్లోనే ఉన్నావనుకో నేను నిన్నేమన్నా చేస్తాననుకో, ఏం చేస్తావు...." గబగబా అన్నాడు

దుర్గ నిప్పులు కురిపిస్తూ చూసింది. "నేనూ... నువ్వూ ...నువ్వు చెప్తున్న పరిస్థితులు ... కూర్చుని కలగను" మామూలుగా అయిపోతూ మెరుపులా వెళ్ళిపోయింది. తను దిమ్మెరపోయాడు

అంతే యింతవరకూ మళ్ళీ తన ముఖం చూళ్ళేదు. తనకి మహా బాధగా వుంది తను చేసిన తప్పేవిటో స్పష్టంగా అర్థం కావటంలేదు. ఏమందసలు. తనెలాగూ ప్రేమిస్తున్నాడు కాబట్టి కొంచెం పరీక్ష పెడదాం అనుకున్నాడేగాని చెడ్డగా ఏం అనుకోలేదే ?

ఇంట్లో ఏం చెపుతుందో అని భయపడ్డాడుగానీ, ఇందాకే దుర్గవాళ్ళ అమ్మ సున్నుండలు తెచ్చిపెట్టి వెళ్ళింది వెళ్తూ "ఏవయ్యా, ఏవన్నా దెబ్బలాడుకున్నారేవిటీ, మీయింటికి రానని తెగేసి చెప్పింది" అంది నవ్వుతూ.

సుబ్బారావు మళ్ళీ లేచి, కిటికీ తెరిచి చూశాడు దుర్గ అక్కడలేదు. దుర్గ చదివేసిన పుస్తకం స్టూలుమీద పడేసివుంది. కనబడింది

ఏం తోచక ఆల్మారా తెరిచి చూశాడు. మూడురోజులనాటి యాపిలు అక్కడక్కడా కుళ్ళుతూ వుంది. తలుపేసి మళ్ళీ పడుకున్నాడు.


ఉచితం ఉచితం ఉచితం

**తెల్ల మచ్చలు**

మా చికిత్సవల్ల తెల్లమచ్చలు గల వారికి పూర్తిగా నయం అవడం ద్వారా మా వైద్యం మంచి కీర్తిని పొందింది. ప్రచారం నిమిత్తం ఒక ప్యాకెట్టు మందు ఉచితంగా ఇవ్వబడును. మొదటి కోర్సు తో నే మచ్చల రంగు మారడం ఆరంభమవుతుంది. జబ్బు వివరాలు వ్రాయండి.

GAUTAM CHIKITSALAYA
(S-DD)
P: O. KATRI SARAI (GAYA)

డా॥ పి. వి. కె. రావ్, B.A., సెక్స్ స్పెషలిస్ట్



వైద్యవిద్వాన్ - వైద్యాచార్య హస్తప్రయోగం, నరముల బలహీనత, అంగము చిన్నదగుట, శీఘ్ర స్ఖలనము - శుక్లనష్టము, సుఖ రోగములకు మానసిక వ్యాధులకు ఆయుర్వేద చికిత్స. పోస్టు ద్వారా కూడా చికిత్స గలదు

రావూస్ క్లినిక్,
బి. బి. రోడ్, తెనాలి. ఫోన్ : 700

SUVARNA